**Series : GEF1H**

**SET ~ 4**

రోల్ నం.

**Roll No.**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | |

ప్రశ్న-పత్ర కోడ్
**Q.P. Code** **11**

परीक्षार्थी प्रश्न-पत्र कोड को उत्तर-पुस्तिका के मुख-पृष्ठ पर अवश्य लिखें ।
Candidates must write the Q.P. Code on the title page of the answer-book.

# తెలుగు

# TELUGU

సమయం : **3** గంటలు | మొత్తం మార్కులు : *80*

*Time allowed : **3** hours* | *Maximum Marks : 80*

**नोट / NOTE**

(I) ఈ ప్రశ్న పత్రంలో అచ్చు వేసిన **15** పుటలు ఉన్నాయో లేదో చూడండి.

Please check that this question paper contains **15** printed pages.

(II) **17** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.

Please check that this question paper contains **17** questions.

(III) విద్యార్థి ప్రశ్న పత్రంలో కుడివైపు ఇచ్చిన ప్రశ్న పత్రం కోడ్ సంఖ్య సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.

Q.P. Code given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.

(IV) **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్న పత్రంలో యథాస్థానంలోని వరుస సంఖ్యను రాయండి.**

**Please write down the serial number of the question in the answer-book at the given place before attempting it.**

(V) ఈ ప్రశ్న పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్న పత్రం ఉదయం 10.15 ని కు యివ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్న పత్రాన్ని చదవాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.

15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the candidates will read the question paper only and will not write any answer on the answer-book during this period.

~

**General Instructions :**

1. Question paper is divided in __4__ Sections.
2. It has __17__ questions.
3. Section – A has __1__ question from __1__ to __1__.
4. Section – B has __2__ questions from __2__ to __3__.
5. Section – C has __7__ questions from __4__ to __10__.
6. Section – D has __7__ questions from __11__ to __17__.
7. Attempt questions as per specific instructions.
8. Write Question No. in answer book before attempting it.

సాధారణ సూచనలు :

1. ప్రశ్నపత్రంలో __4__ విభాగాలున్నాయి.
2. ఇందులో __17__ ప్రశ్నలున్నాయి.
3. విభాగం – A లో __1__ నుండి __1__ వరకు మొత్తం __1__ ప్రశ్న ఉంది.
4. విభాగం – B లో __2__ నుండి __3__ వరకు మొత్తం __2__ ప్రశ్నలున్నాయి.
5. విభాగం – C లో __4__ నుండి __10__ వరకు మొత్తం __7__ ప్రశ్నలున్నాయి.
6. విభాగం – D లో __11__ నుండి __17__ వరకు మొత్తం __7__ ప్రశ్నలున్నాయి.
7. ప్రశ్నలను నిర్దేశిత సూచలను అనుసరించి రాయండి.
8. జవాబు రాయడానికి ముందు ప్రశ్న సంఖ్యను రాయండి.

## విభాగం – 'ఎ' (Section – A)

1. క్రింది గద్యాంశాలను చదివి, ఒక దానికి కింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరైన జవాబులను గుర్తించి రాయండి. **5 × 2 = 10**

(A) భారతీయ భాషా కుటుంబాల్లోనే కాక, ప్రపంచ భాషా కుటుంబాల్లో అతిపెద్ద భాషా కుటుంబం ద్రావిడ భాషా కుటుంబం. ఈ ద్రావిడ భాషా కుటుంబం ముఖ్యంగా దక్షిణ భారతదేశం అంతటా వ్యాపించి ఉంది. దాదాపు 4 వేల సంవత్సరాల ప్రాచీన సుదీర్ఘ చరిత్ర వుంది. 23 భాషలతో, ఇంచుమించు 24 కోట్ల జనాభాతో విలసిల్లుతుంది. ద్రావిడ భాషా కుటుంబంలో తెలుగు భాష చాలా విశిష్టమైంది. భారతదేశంలో మాట్లాడే వివిధ ద్రావిడ, ద్రావిడేతర కుటుంబ భాషల్లో తెలుగుభాష ప్రముఖ స్థానం ఆక్రమించింది. పాశ్చాత్యులు, తెలుగుభాష గొప్పతనాన్ని గూర్చి వేనోళ్ళ పొగిడారు. మరుగున పడిన అనేక

తెలుగు కావ్యాల్ని, పద్యాల్ని, ఇతర రచనల్ని వెలుగులోకి తెచ్చారు. నిఘంటువుల్ని, వ్యాకరణ గ్రంథాల్ని స్వయంగా రాశారు. పరిష్కృత ప్రతులు తయారుచేసి ముద్రించారు. తెలుగుభాషకు వీరుచేసిన సేవ అనన్య సామాన్యం. తెలుగు భాషకు అంతర్జాతీయంగా కీర్తి ప్రతిష్ఠలు తెచ్చింది పాశ్చాత్యులే అన్న విషయం మనం మరచిపోకూడదు.

తెలుగుభాషకున్న విశిష్టతను బట్టి, శ్రుతి మాధుర్యాన్ని బట్టి పాశ్చాత్యులు ఈ భాషను "ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" గా ప్రస్తుతించారు. భారతీయ భాషల్ని విపులీకరిస్తూ జె.టి.యస్. హాల్డేన్ తెలుగుభాషకు, అత్యంత సమన్వయ శక్తివున్నదనీ, దీనికి విభిన్న స్రవంతుల్ని తనలో లీనం చేసుకొనే సమర్థత వున్నదని కొనియాడాడు. సాహితీ సమరాంగణ సార్వభౌముడు శ్రీకృష్ణదేవరాయలు "దేశ భాషలందు తెలుగులెస్స" అని కొని యాడాడు. యావత్ భారతదేశంలో సంగీతానికి అనువైన చక్కని అజంత భాష తెలుగు. క్రీస్తు పూర్వం హాలుని "గాథాసప్తశతి" రచనా కాలానికే, తెలుగుభాష వాడుకలో వున్నట్లు చారిత్రక సాహిత్య పరిశోధనల ద్వారా తేటతెల్లమవుతుంది.

**ప్రశ్నలు :**

(i) మరుగున పడిన అనేక తెలుగు కావ్యాల్ని, పద్యాల్ని వెలుగులోకి తీసుకు వచ్చింది ఎవరు ?

(A) ప్రాచ్యులు
(B) పాశ్చాత్యులు
(C) చోళులు
(D) శాతవాహనులు

(ii) హాలుడు వ్రాసిన గ్రంథమేది ?

(A) పూర్వగాథాలహరి
(B) గాథా సప్తశతి
(C) శబ్దరత్నాకరం
(D) సౌందర్యలహరి

(iii) భారతీయ భాషలను విపులీకరిస్తూ తెలుగు భాషకు అత్యంత సమన్వయ శక్తి కలదని కొనియాడింది ఎవరు ?

(A) సి.పి. బ్రౌన్
(B) శ్రీకృష్ణదేవరాయలు
(C) జె.టి.ఎస్. హాల్డేన్
(D) జార్జి గ్రియర్సన్

(iv) ప్రపంచ భాషా కుటుంబాల్లో అతిపెద్ద భాషా కుటుంబం ఏది ?

(A) ఇండోయూరోపియన్ భాష (B) ద్రావిడ భాష

(C) సంస్కృత భాష (D) టిబెట్ బర్మన్ భాష

(v) వివిధ ద్రావిడ, ద్రావిడేతర కుటుంబ భాషల్లో ప్రముఖ స్థానం ఆక్రమించిన భాష ఏది ?

(A) తెలుగు (B) కన్నడం

(C) తుళు (D) తమిళం

**లేదా (OR)**

(B) తెలుగు సాహితీ జగత్తులో కమ్మని కవితాత్మ శోభించే కావ్య ప్రసూనాలు విరియించిన విదుషీమణులెందరో ఉన్నారు. పురుషులకు తీసిపోని విధంగా రసభావ బంధురములైన కావ్యరచనలు చేసి విశ్వమానవ హృదయాలను రంజింపజేశారు. "ముదితల్ నేర్వగరాని విద్యగలదే ముద్దార నేర్పించినన్" అన్నారు చిలకమర్తి. నేర్వవలసిన పనిలేకుండా సహజ ప్రతిభా వ్యుత్పత్తులు కలిగి, వాసికెక్కిన కవయిత్రులు వివిధ శాస్త్ర పురాణాది గ్రంథాలు చదివి, పారంగతులైన కోమలాంగులు ఎందరో ఉన్నారు. వేదకాలము నాటికే అపాల, శాశ్వతి, గార్గి, మైత్రేయి, సులభ మొదలైన వారు పండిత సభలలో పాల్గొని పేరు పొందినట్లు తెలుస్తోంది.

సంస్కృత కవి వరేణ్యుడు దండిచే, సరస్వతిచే మెప్పుపొందిన నీలభట్టారక అనే నామాంతరము గల నిజ్జక, భోజరాజు పట్టమహిషి లీలావతి మొదలైన కవయిత్రులు అనేకులు చక్కని రచనలు చేసినట్లుగా తెలుస్తుంది. పదకవితా పితామహునిగా పేరుపొందిన తాళ్ళపాక అన్నమాచార్యుని పెద్ద భార్య తాళ్ళపాక తిమ్మక్క మధుర మంజులమగు మంజరీ ద్విపద ఛందస్సులో సుభద్రాకళ్యాణం అనే కావ్య రచించింది.

~

అయితే కావ్యం వెలుగులోకి రాకపూర్వమే మొల్ల రామాయణమే ప్రథమాంధ్ర కావ్యమని, మొల్లయే తొలి తెలుగు కవయిత్రి అని సాహిత్యకారులు భావించారు. కానీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారి కృషి ఫలితంగా 18వ శతాబ్ది వరకు విశేషాదరణ పొంది తరువాత కనుమరుగైన కావ్యము బయల్పడినది. దీనితో ప్రథమాంధ్ర కవయిత్రి తిమ్మక్కయే అని స్థిరపడింది.

**ప్రశ్నలు :**

(i) తొలి తెలుగు కవయిత్రి ఎవరు ?

(A) మైత్రేయి (B) సులభ

(C) మొల్ల (D) తిమ్మక్క

(ii) సుభద్రాకళ్యాణం వ్రాసినది ఎవరు ?

(A) లీలావతి (B) తాళ్ళపాక తిమ్మక్క

(C) అపాల (D) గార్గి

(iii) వాసికెక్కిన – జాతీయానికి అర్థం రాయండి.

(A) బాగా వాచిపోయినా (B) ప్రఖ్యాతిగాంచిన

(C) అప్రతిష్టపాలైన (D) కనుమరుగైన

(iv) దండిచే మెప్పుపొందినది ఎవరు ?

(A) అపాల (B) నీలభట్టారక

(C) మైత్రేయి (D) సులభ

(v) పదకవితా పితామహుడు ఎవరు ?

(A) భోజరాజు (B) చిలకమర్తి

(C) ప్రభాకరశాస్త్రి (D) తాళ్ళపాక అన్నమాచార్యులు

## విభాగం – 'బి' (Section – B)

2. క్రింది విషయాన్ని వివరిస్తూ, మిత్రుడుకి / మిత్రురాలికి లేఖ రాయండి. **1 × 5 = 5**

'ఢిల్లీలో నివసిస్తున్న శివకుమార్ అక్కడి ప్రగతి మైదానంలో జరిగిన "పుస్తక ప్రదర్శనను" గురించి వివరిస్తూ, శ్రీకాకుళంలో నివసిస్తున్న తనమిత్రుడు నందన్ కు రాసినట్లుగా లేఖ రాయండి.

**లేదా (OR)**

"మీ ప్రాంతంలో దొంగతనాలు గానీ, ఎటువంటి అరాచకాలు గానీ జరుగకుండా కట్టు దిట్టమైన భద్రత నిర్వహిస్తున్న పోలీసుల పనితీరును మెచ్చుకుంటూ స్థానిక పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌కు" లేఖ రాయండి.

3. క్రింది వానిలో ఏదైనా **ఒక అంశమును** గురించి సుమారు **200** పదాలకు మించకుండా వ్యాసం రాయండి. **1 × 8 = 8**

(i) జాతీయ సమైక్యత

(ii) ప్రచార సాధనాలు

(iii) ప్రపంచ శాంతి

(iv) నిరుద్యోగ సమస్య

~

## విభాగం – 'సి' (Section – C) $4 \times 1 = 4$

4. సంధులకు చెందిన క్రింది వానిలో **నాలుగు** ప్రశ్నలకు, సరైన జవాబులను గుర్తించి రాయండి.

(i) "కర్మధారయంబులందు ఉత్తునకచ్చు పరమగునపుడు టుగాగమంబగు ఈ సూత్రం ఏ సంధికి చెందింది ?

(A) టుగాగమ సంధి (B) రుగాగమ సంధి

(C) పుంప్వాదేశ సంధి (D) పడ్వాడి సంధి

(ii) క్రింది వానిలో గసడదవాదేశ సంధికి చెందిన ఉదాహరణ ఏది ?

(A) జవరాలు (B) నీవుడక్కరివి

(C) భయపడు (D) కట్టెదురు

(iii) 'కలుకుటమ్మ్కు' ఈ పదం ఏ సంధికి చెందింది ?

(A) పడ్వాది సంధి (B) టుగాగమ సంధి

(C) రుగాగమ సంధి (D) త్రిక సంధి

(iv) "ద్విరుక్తం" అనగా ?

(A) ఒకసారి పలుకబడేది (B) మూడుసార్లు పలుకబడేది

(C) రెండుసార్లు పలుకబడేది (D) నాలుగుసార్లు పలుకబడేది

(v) "ఆదేశం" – అనగా ?

(A) రెండు వర్ణాల స్థానంలో మరో వర్ణమువచ్చిచేరుట

(B) ఒక వర్ణమును తొలగించి మరొక వర్ణము శత్రువు వలేవచ్చిచేరుట

(C) రెండు వర్ణముల మధ్యమిత్రునివలే మరొక వర్ణము వచ్చిచేరుట

(D) ఏదీ కాదు

~

5. ఛందస్సుకు చెందిన క్రింది వానిలో **నాలుగు** ప్రశ్నలకు సరైన జవాబులను గుర్తించి రాయండి.

"వెన్నెలవెల్లి పాల్కడలి వ్రేకదనంబునబేర్చి దిక్కులున్" **4 × 1 = 4**

(i) పై పద్యపాదం ఏ వృత్త పద్యానికి చెందింది ?

(A) ఉత్పలమాల (B) చంపకమాల

(C) శార్దూలం (D) మత్తేభం

(ii) పై పద్య పాదంలో గల భ గణాలు ఎన్ని ?

(A) 1 (B) 3

(C) 4 (D) 2

(iii) పై పద్య పాదంలో ఆరవ గణం ఏది ?

(A) 'భ' గణం (B) 'వ' గణం

(C) 'న' గణం (D) 'ర' గణం

(iv) పై పద్య పాదంలో గల గణాల సంఖ్య ?

(A) 5 (B) 6

(C) 7 (D) 8

(v) పై పద్య పాదంలోని పునరావృతమయ్యే గణాలు ఏవి ?

(A) భ, ర (B) భ, వ

(C) భ, న (D) ర, వ

6. సమాసాలకు చెందిన క్రింది వానిలో **రెండు** ప్రశ్నలకు, సరైన జవాబులను గుర్తించి రాయండి.

**2 × 1 = 2**

(i) 'ఉభయ పదార్థ ప్రధానమైనది' ఏ సమాసం ?

(A) ద్వంద్వ సమాసం (B) బహుబ్రీహి సమాసం

(C) ద్విగు సమాసం (D) రూపక సమాసం

(ii) "వాముసారథి" ఈ పదం ఏ సమాసానికి చెందిన ఉదాహరణ ?

(A) ద్వంద్వ సమాసం (B) ద్విగు సమాసం

(C) బహుబ్రీహి సమాసం (D) రూపక సమాసం

(iii) క్రింది వానిలో రూపక సమాసానికి చెందిన ఉదాహరణ ఏది ?

(A) జయశ్రీ (B) చంచలాత్ములు

(C) అహర్నిశలు (D) ఏడుగంటలు

7. అలంకారాలకు చెందిన క్రింది వానిలో **రెండు** ప్రశ్నలకు, సరైన జవాబులను గుర్తించి, రాయండి. **2 × 1 = 2**

(i) 'సామాన్య వాక్యాన్ని విశేష వాక్యంతోను, విశేషవాక్యాన్ని సామాన్య వాక్యంతోనూ సమర్థించుటను' ఏ అలంకారం అంటారు ?

(A) ఉపమాలంకారం (B) క్రమాలంకారం

(C) అతిశయోక్తి అలంకారం (D) అర్థాంతరన్యాసాలంకారం

~

(ii) క్రింది వానిలో అతిశయోక్తి అలంకారానికి ఉదాహరణ ఏది ?

(A) రామలక్ష్మ ణులు సీతా ఊర్మిళలను వివాహ మాడిరి.

(B) హనుమంతుడు సముద్రమును దాటేను. మహాత్ములకు సాధ్యము కాని కార్యము కలదా !

(C) సీతామోము చంద్రబింబంవలె అందంగా ఉన్నది.

(D) ఆనగరంలోని మేడలు ఆకాశాన్ని తాకుతున్నాయి.

(iii) 'ఒక క్రమాన్ని అనుసరించి పదాలను ఉపయోగించుటను' ఏ అలంకారం అంటారు ?

(A) ఉపమాలంకారం

(B) క్రమాలంకారం

(C) అతిశయోక్తి అలంకారం

(D) అర్థాంతరన్యాసాలంకారం

8. క్రింది జాతీయాలకు చెందిన ప్రశ్నలలో నాలుగు ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించండి. **4 × 1 = 4**

(i) స్వస్తివాచకం

(A) ప్రారంభించడం (B) విరమించడం

(C) ప్రవేశించడం (D) గౌరవించడం

(ii) నీరుకారిపోవడం

(A) నీరు దారలు దారలుగా కారడం

(B) నిరుత్సాహపడడం

(C) నీరు సముద్రంలో కలవడం

(D) నీరు ప్రవహించడం

(iii) అగ్గిమీద గుగ్గిలం

(A) అగ్గిమీద గుగ్గిలం వేయడం

(B) హోమంలో గుగ్గిలం వేయడం

(C) అతికోపం ప్రదర్శించడం

(D) అతి ప్రేమను చూపడం

(iv) కనువిప్పు

(A) ప్రతిఫలించడం

(B) జ్ఞానోదయం కావడం

(C) ఆధరించడం

(D) నిరాధరించడం

(v) కడుపులు మాడ్చుకొను

(A) ఆశపడడం

(B) సంతోషపడడం

(C) అసూయ పడడం

(D) పస్తులుండడం

9. క్రింది సామెతలకు చెందిన ప్రశ్నలలో **రెండు** ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించండి. **2 × 1 = 2**

(i) ఒక వ్యక్తితో మాట్లడేటప్పుడు అతని మాటలను బట్టి మనో భావాన్ని అర్థం చేసుకునే సందర్భం.

(A) చల్లకొచ్చి ముంత దాచడం

(B) ఆవలిస్తే పేగులు లెక్కపెట్టడం

(C) ఆదిలోనే హంసపాదు

(D) అందని ద్రాక్షపండు పుల్లన

(ii) అత్తమేద కోపాన్ని మట్టికుండ మీద చూపినట్టు

(A) అనుయానం పెనుభూతం

(B) భగీరథ ప్రయత్నం

(C) ఇల్లుచూచి ఇల్లాలిని చూడటం

(D) అత్తమీద కోపం దుత్తమీద చూపడం

(iii) ఒక సమస్యతో బాధ పడే వారికి వేరొక సమస్య వచ్చి పడటం.

(A) మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు

(B) కూసే గాడిద వచ్చి మేసే గాడిదను చెడగొట్టినట్టు

(C) తాచెడ్డకోతి వనమెల్ల చెరచినట్టు

(D) కాకిపిల్ల కాకికి ముద్దు

10. క్రింది పదాలలో **రెండింటికి** సరైన పర్యాయ పదాలను ఎన్నుకొని రాయండి. **2 × 1 = 2**

(i) ఆదేశం

(A) ఉత్తరువు, నిర్దేశం (B) ఉత్తరువు, విజ్ఞానం

(C) నిర్దేశం, నిరుపమానం (D) ఉత్తరువు, ఉద్దేశం

(ii) 'చక్షువు'

(A) నేత్రం, పత్రం (B) నేత్రం, నయనం

(C) నేత్రం, నైవేద్యం (D) అక్షి, ఆన

(iii) 'గంగ'

(A) భాగీరథి, జాహ్నవి (B) చంద్రిక, వెన్నెల

(C) జ్యోత్స్న, రవి (D) నిశి, రేయి

~

## విభాగం – 'డి' (Section – D)

11. క్రింది వానిలో **ఒక** ప్రశ్నకు జవాబు రాయండి. **1 × 2 = 2**

(i) జానపదుని లేఖలో కవి ఏఏ విషయాలను గురించి రాసాడు ?

(ii) సంపాదకులు మహిళావరణం పుస్తకాన్ని ఎందుకు తీసుకు రావాలనుకున్నారు ?

12. క్రింది వానిలో **ఒక** ప్రశ్నకు క్లుప్తంగా జవాబు రాయండి. **1 × 4 = 4**

(i) 'ధన్యుడు' పాఠంలోని మంథరుని మాటలను మీరు సమర్థిస్తారా ? ఎందుకు ?

(ii) 'గోరంత దీపాలు' పాఠంలోని వృద్ధుడు, ప్రయోజకుడైన యువకుని మధ్య ఉన్న సంబంధం ఎలాంటిది ? వారి మధ్య ఉన్న సంబంధాన్ని, అనురాగాన్ని మీ సొంత మాటల్లో వివరించండి.

13. క్రింది వానిలో **రెండింటికి** సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. **2 × 3 = 6**

(i) అన్నా ! ఈ లెక్క చెప్పి పడుకో కూడదా !

(ii) అనృతమాడుట కంటె మౌనము మేలు.

(iii) ప్రతివాళ్ళూ ప్రశ్నించారు చరిత్రసాగిన క్రమాన్ని ప్రతివాళ్ళూ ప్రయత్నించారు చరిత్రను మార్చడానికి.

(iv) మీరెక్కడున్నా, నేనెక్కడున్నా తమ పాదాలకు ప్రణమిల్లే అవకాశాన్ని మహా అదృష్టంగా భావిస్తాను.

~

14 క్రింది పద్యాలలో **ఒకదానికి** ప్రతిపదార్థము రాయండి. **1 × 7 = 7**

(i) అనలజ్యోతుల నీపతివ్రతల బాపాచారులై డాయు భూ

జనులెల్లన్ నిజసంపదల్ దొఱగిమస్తధ్వస్తులైపోరె ? వి

త్తనమే నిల్చునె ? మున్నెఱుంగమె పులస్త్య బ్రహ్మసంతాన ? మో

జననీ హైందవ భూమి నీ పగిడి దుశ్చారిత్రముల్ సాగునే ?

**లేదా OR**

(ii) నీరము తప్తలోహమున నిల్చియనామకమైనశించు నా

నీరము ముత్యమట్లు నళనీదళ సంస్థితమై తనర్చు నా

నీరమె శుక్తిలో బడి మణిత్వముగాంచు సమంచితప్రభన్

పౌరుష వృత్తులిట్లధమ మధ్యమ నుత్తము గొల్చువారికిన్.

15. క్రింది వానిలో **ఒక** ప్రశ్నకు జవాబు రాయండి. **1 × 4 = 4**

(i) ‘భిక్ష’ పాఠంలోని కథను సంక్షిప్తంగా రాయండి.

(ii) సజ్జన లక్షణాలను పేర్కొనండి.

~

16. క్రింది వానిలో **రెండింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి. **2 × 3 = 6**

(i) ఏ హైందవుడైన నీగతి నమర్యాదన్ బ్రవర్తించునే.

(ii) ప్రవాహ తరంగాలు ఆకాశానికెగిశాయి.

(iii) మనిషి కనువిచ్చినప్పుడే వాని అందచందాలు చవిగొన్నారు.

(iv) బంతి సాగించె భుక్తి శాలాంతరమున.

17. క్రింది వానిలో **రెండు** ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలును రాయండి. **2 × 4 = 8**

(i) వాల్మీకి రామాయణ రచనకు శ్రీకారం చుట్టిన విధానం గురించి తెలపండి.

(ii) సీతా రామ లక్ష్మ ణులు వనవాసానికి వెళ్ళిన వృత్తాంతాన్ని తెలపండి.

(iii) వాలి సుగ్రీవుల విరోధం గురించి రాయండి.

(iv) సేతువు నిర్మాణం గురించి రాయండి.

~